

పేదల ఇంట సంక్షేమ వెలుగులు నింపడమే నా లక్ష్యం

- అర్హులందరికీ పింఛన్లు అందేలా కృషి చేస్తా: ఎమ్మెల్యే బాలునాయక్

- కొండమల్లేపల్లి మండలంలో 554 మందికి కొత్త పింఛన్లు

కొండమల్లేపల్లి, నవంబర్ 17,(ప్రజాజ్యోతి):

దేవరకొండ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ స్పష్టం చేశారు.

వివరాలు 2లో



బుధవారం 18 నవంబర్ 2026 పేజీలు:18

ప్రతి ఇంటికి ఇందిరమ్మ ధీమా

- రూ, 5 లక్షల జీవిత బీమా రక్షణ

- నవంబర్ 19 సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

- 18 బి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సంపాదపరుడు కి వర్తింపు

- ఆధారు ప్రమాణికం.. నామినీల ఎంపిక

- బీమా వాట పంపిణీలో కుటుంబ సభ్యులకే పూర్తి స్వేచ్ఛ



ఆలేరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

కుటుంబానికి ఆధారమైన పెద్దదిక్కును కోల్పోయిన విశాద వేల ఆర్థికంగా ఇల్లు కుంగిపోకుండా అండగా నిలిపేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశంలోనే వినూత్న సంక్షేమానికి శ్రీకారం చుట్టింది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఎలాంటి ప్రీమియం భారం లేకుండా కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.,,5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం గా ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆలేరు పట్టణం మండల కేంద్రంలోని ఎంపీడీవో సత్యంజనేయ ప్రసాద్ తాసిల్దార్ ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పర్య వేక్షణలో మండలంలోని సుమారు..

వివరాలు 2లో

బాలికల హై స్కూల్ లో ఏఐ ఆధారిత టుటోరిక్స్ విధానం ప్రారంభం

- విద్యారంగంలో సాంకేతిక విప్లవానికి నాంది ఏ ఐ

- విద్యార్థుల భవిష్యత్తుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, నవంబర్ 17,(ప్రజాజ్యోతి):

విద్యారంగంలో సాంకేతిక విప్లవానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) నాంది పలుకుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ మరియు

వివరాలు 2లో

పేదల సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యమివ్వాలి

- వృద్ధాప్య పింఛన్ల మంజూరుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా.పింఛన్ పెంపునకు కృషి చేస్తా


- 2,418 మందికి చేయూత మంజూరు పత్రాల పంపిణీ

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వం పెట్టుబడిదారులు, ధనవంతులు, కాంట్రాక్టర్ల కోసం కాకుండా పేదల సంక్షేమం కోసం పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం దామెరలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

వివరాలు 2లో



ప్రతి ఇంటికి ఇందిరమ్మ భీమా

మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు ఈ ఫలాలు అందేలా యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది.కష్టకాలంలో కొండంత అండగా సాధారణంగా రోజువారి కూలీలు అసంఘటిత రంగ కార్మికులు మధ్యతరగతి కుటుంబాల్లో సంపాదించే వ్యక్తి అకాల మరణం చెందుతే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుంది. పిల్లల చదువులు కుటుంబ పోషణ అప్పుల భారం పెను సవాలుగా మారుతాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధిత కుటుంబాలు ఇతరులపై ఆధారపడకుండా ఆర్థికంగా నిలదుక్కునేందుకు రూ., 5 లక్షల జీవిత బీమా సయం అందిస్తుంది.

డిజిటల్ పారదర్శకత విశ్రుత అవగాహన

నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు భవిష్యత్తు వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. దరఖాస్తు వివరాలను డిజిటల్ విభాగంలో నమోదు చేసిన తర్వాత బీమా పొందే వ్యక్తి నామినీలు వాటాల వివరాలను సిబ్బంది తిరిగి ఆ కుటుంబ సభ్యులకు చదివి వినిపిస్తారు వారి పూర్తి అంగీకారం తీసుకున్న తర్వాతనే నమోదును ఖరారు చేస్తారు. పథకం పై అవగాహన కల్పించేందుకు నవంబర్ 4 నుండి 18 వరకు గ్రామాలలో డప్పు చాటింపు దండోరా ద్వారా పట్టణాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా సమాచారం చేరవేస్తున్నారు.

నవంబర్ 19 నుంచి ప్రత్యేక కేంద్రాలు

పథకం ప్రారంభమయ్యే నవంబర్ 19 నుంచి గ్రామపంచాయతీలు మున్సిపల్ వార్డుల స్థాయిలో ప్రత్యేక నమోదు కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో పని చేస్తూ అర్హులందరినీ నమోదు చేయనున్నారు. ప్రజలు తమ ఆధార్ వివరాలను సరిచూసుకొని కుటుంబ సభ్యులతో చర్చించి నామినీలను ఖరారు చేసుకోవాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అర్హతలు కుటుంబ సభ్యులకే ఎంపిక స్వేచ్ఛ

కుటుంబ పోషణలో కీలకమైన 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తికి ఈ బీమా వర్తిస్తుంది. వయసు నిర్ధారణకు ఆధార కార్డులోని పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారు ఒక ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే వారు ఉంటే ఎవరికి భీమరక్షణ కల్పించాలనేది కుటుంబ సభ్యుల చర్చించుకుని నిర్ణయించుకోవాలి .బీమా పొందే వ్యక్తి తమ కుటుంబంలో ఒకరిని లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా పెట్టుకోవచ్చు అంతేకాకుండా రూ. 5 లక్షల బీమా మొత్తాన్ని నామినీలకు ఏ నిష్పత్తిలో పంచాలనేది కూడా ముందే నిర్ణయించుకొనే వెసులుబాటు కల్పించారాన్నారు.

బాలికల హై స్కూల్ లో ఏఐ ఆధారిత టుటోరిక్స్ విధానం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి





రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్యుటోరిక్స్ -- ఏ ఐ బేస్డ్ పర్సనలైజ్డ్ లెర్నింగ్ సిస్టమ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానం అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, విద్యారంగంలో కూడా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి విద్యార్థి నేర్చుకునే విధానం, సామర్థ్యం, అభ్యసన వేగం వేర్వేరుగా ఉంటాయని, అలాంటి విద్యార్థులకు వారి అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత అభ్యసనాన్ని అందించడంలో ఏ ఐ ఆధారిత విద్యా విధానాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలని, విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలనుసాధించాలని ఆకాంక్షించారు.విద్య అనేది కేవలంమార్కులు సాధించడం మాత్రమే కాదని, విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే నిజమైన విద్య అని అన్నారు.విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి వినూత్నకార్యక్రమాలకు తన సంపూర్ణసహకారం ఎల్లప్పుడూఉంటుందని తెలిపారు.సమాజ సేవతో పాటు విద్యా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రోటరీ సంస్థ సేవలను ఎమ్మెల్యే అభినందించారు.మిర్యాలగూడలో ఏ ఐ ఆధారిత వ్యక్తిగత అభ్యసన విధానాన్ని పరిచయం చేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యా సాంకేతికత మరింత చేరువై, వారి విద్యా ప్రగతికి దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాలకృష్ణ , కౌన్సిలర్ దైద సోమ సుందర్ , రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ ఉదయ్ పిలానీ,రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షుడు మాశెట్టి శ్రీనివాసు, కార్యదర్శి రేపాల వీరయ్య, రోటరీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంట సంక్షేమ వెలుగులు నింపడమే నా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కొండమల్లేపల్లి మండలంలో నిర్వహించిన చేయూత ఆసరా పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. మండలంలో 554 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 4.60 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేసి పేదలకు అండగా నిలిచామని తెలిపారు. పేదల కష్టాలు తెలిసిన ప్రజా ప్రభుత్వంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు.దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యమివ్వాలి

మొదటిపేజీ తరువాయి



అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇది శుభదినమన్నారు. గత పదేళ్లలో మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మాత్రమే కొన్ని పింఛన్లు మంజూరయ్యాయని, ఆ తర్వాత కొత్త పింఛన్లు రాలేదని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు వృద్ధాప్య పింఛన్ల మంజూరు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంతో పాటు లబ్ధిదారుల తరపున పోరాడతాన్నారు. ప్రస్తుతం ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు చేయూత పింఛన్లు మంజూరు చేయడం మంచి నిర్ణయమన్నారు. వీరితోపాటు వృద్ధులకు కూడా పింఛన్లు అందిస్తే మరింత మంది పేదలకు ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, వారి ఆశయాలకు అనుగుణంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని పేర్కొన్నారు.అంతకుముందు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ రాష్ట్ర గీతం ‘జయ జయహే తెలంగాణ’ ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 531 మంది, చౌటుప్పల్ మండలంలో 970 మంది, నారాయణపురం మండలంలో 917 మంది కలిపి మొత్తం 2,418 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్, నారాయణపురం సింగిల్ విండో చైర్మన్లు ఈదుల మస్తాన్‌బాబు, జక్కిడి జంగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్, కమిషనర్ వెంకటేశ్వర నాయక్, ఎంపీడీవోలు శ్రీలత, ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ వీరాబాయి, పబ్బు రాజుగౌడ్, వైస్ చైర్మన్లు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పర్నె శివారెడ్డి, గోసిక వినయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దాంగ హామీలకు నేటితో మూడేళ్లు

ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు.. అమలులో మాత్రం శూన్యం

- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 17,(ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ నాయకులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. 2023 నవంబర్ 17న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభయహస్తం మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానమని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు, అందులో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి నేటికీ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.62 ప్రధాన అంశాలతో 42 పేజీల్లో రూపొందించిన అభయహస్తం మేనిఫెస్టోలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు ఆర్థిక సాయం, వ్యవసాయ కూలీలకు భరోసా, వరికి రూ.500 బోనస్, తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. అయితే వాటిలో అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గొప్పగా ప్రచారం చేసుకున్న అభయహస్తం నేడు శూన్యహస్తంగా మారిందని ఎద్దేవా చేశారు.తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు 38 క్యాబినెట్ సమావేశాలు జరిగినా ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. గాంధీభవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో ఏఐసీసీ అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా వంటి హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల భృతి, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీల సంగతేంటని ప్రశ్నించారు. విద్యారంగంలో విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు, ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌ల పెంపు వంటి హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఐదేళ్లలో బీసీ సంక్షేమానికి రూ.లక్ష కోట్లు, బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత వంటి హామీలను నెరవేర్చాలని అన్నారు.గౌడ, ముదిరాజ్, మత్స్యకారులు, గొర్రెల కాపరులు, చేనేత కార్మికులు, చేతివృత్తుల వారికి ఇచ్చిన హామీలను సైతం ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. రెండో విడత గొర్రెల పంపిణీ, గీత కార్మికులకు ఈత చెట్ల పెంపకానికి భూమి, 90 శాతం సబ్సిడీ, గౌడలకు మద్యం దుకాణాల లైసెన్సుల్లో 25 శాతం రిజర్వేషన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రజల ఆశలను ఓట్లుగా మార్చుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత హామీలను



విస్మరించడం ప్రజలను వంచించడమేనని రవీంద్ర కుమార్ అన్నారు. గాంధీ పేరు చెప్పుకుని రాజకీయాలు చేసే కాంగ్రెస్ పార్టీ, గాంధీభవన్ సాక్షిగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ మాయమాటలను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని, మాటలతో కాలయాపన చేయకుండా ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యం చేస్తే ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీల రవికుమార్, గాజుల రాజేష్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, ముత్యాల రవికుమార్, బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచులు ఆడారపు హరికృష్ణ, బషీర్, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు ఎండీ జనీబాబా, యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఇలియాస్ పటేల్, మకాం చంద్రమౌళి, మాడెం రాములు, ఆఫ్రోజ్, వంగూరి పాపయ్య గౌడ్, గుండాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో కస్టమ్ హైరింగ్ సెంటర్ లు



మునగాల నవంబర్17(ప్రజా జ్యోతి):



కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా కస్టమ్ హైరింగ్ సెంటర్లను ప్రవేశపెట్టినట్టు మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, శ్రీ శక్తి సమభావన సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాలు ఈ పథకానికి అర్హులని ఈ కస్టమ్ హైరింగ్ సెంటర్ యాంత్రికరణ పథకంలో రైతులకు కావాల్సిన పరికరాలు సబ్సిడీపై పొంది, వాటిని కిరాయికి ఇచ్చి సంఘాల తో పాటు రైతులు తక్కువ కిరాయి ఖర్చుతో అభివృద్ధి చెందాలి అనేది ముఖ్య ఉద్దేశమని అన్నారు ఈ పథకంలో తీసుకునే పనిముట్లకు 40 శాతం లేదా గరిష్టంగా 20 లక్షల సబ్సిడీ వర్తిస్తుంది. ట్రాక్టర్ లు, రోటోవేటర్ లు, హార్వెస్టర్ లు, గడ్డి కట్టే మెషీన్లు, వడ్లు ఎండబెట్టే డ్రయర్ లు, గట్లు వేసే మెషిన్ లు, మొదలగు 34 రకాల యంత్రాలలో కావలసినవి మాత్రమే, ఎన్ని అయినా తీసుకోవచ్చని మునగాల రైతు వేదికలో మండలంలోని 4 సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సెక్రటరీలకు, గ్రామ, మండల సమభావన సంఘాల అధికారులు, సభ్యులకు, రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల సహకార సంఘం అధ్యక్షులు కందిబండ సత్యనారాయణ, కొక్కిరేణి సహకార సంఘ అధ్యక్షులు చంద్రయ్య, కరుణాకర్, బసవయ్య, శ్రీనివాస్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళా రైతు లను తన కారులో ఆసుపత్రికి తరలింపు







మిర్యాలగూడ, నవంబర్ 17,(ప్రజాజ్యోతి):

అధికారిక హంగు, ఆర్భాటం కన్నా... మానవత్వమే మిన్న అని మరోసారి నిరూపించాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మంగళవారం మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారు అద్దంకి – నార్కట్ పల్లి రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదం లో దామరచర్ల మండలం బొల్లిగుట్ట తండాకు చెందిన రైతు ధాన్యం ట్రాక్టర్ ను మిర్యాలగూడ రైస్ మిల్లుకు తీసుకువస్తుండగా, అదే దారిలో వస్తున్న టిప్పర్ లారీ వెనక నుండి ట్రాక్టర్ను ఢీ కొట్టడంతో ధాన్యం ట్రాక్టర్ బోల్తా పడటం జరిగింది. ట్రాక్టర్ ఇంజన్ పై ప్రయాణిస్తున్న మహిళ రైతు పాప డాక్టర్ నుండి కింద పడటంతో బలమైన గాయం తగిలింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రమాదం జరిగిన తీరును క్షతగాత్రులను అడిగి తెలుసుకుని వెంటనే తన అనుచరుల సాయం తో తన సొంత వాహనంలో గాయపడిన రైతులను మిర్యాలగూడ ప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందజేయాలని డాక్టర్లను కోరారు. ప్రమాదానికి కారణమైన వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలీసుకు సూచించారు.ఆపదలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్పందించిన తీరుపై నియోజకవర్గంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లిడ్ క్యాప్ భూములను కాపాడాలి

- మందకృష్ణ మాదిగ - ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి విజ్ఞప్తి

నార్కట్ పల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

గచ్చిబౌలి రాయదుర్గంలోని లిడ్ క్యాప్ భూములను కాపాడాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కోరారు.చిట్యాల మండలంలోని మదర్ డెయిరీ గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంను మంద కృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి రాయదుర్గంలోని లిడ్ క్యాప్ భూములకు సంబంధించి పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.లిడ్ క్యాప్‌కు చెందిన ఆరున్నర ఎకరాల భూమిని యూనిట్ మాల్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించడాన్ని వెంటనే రద్దు చేయాలని, అలాగే పెట్రోల్ బంక్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ కోసం కేటాయించిన మూడున్నర ఎకరాల భూముల కేటాయింపులను కూడా రద్దు చేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లిడ్ క్యాప్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక కమిటీని నియమించాలని కోరారు.
దీనిపై ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందిస్తూ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలందరితో సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు



డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇంజన్ వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కోళ్ల శివ మాదిగ, రాష్ట్ర సమన్వయకర్త జానకిరామ్ చౌదరి, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, కొమిరె స్వామి మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ, మాచర్ల సుదర్శన్ మాదిగ, వంగూరు ప్రసాద్ మాదిగ, పెరిక లింగస్వామి మాదిగ, నోముల పురుషోత్తం మాదిగ, మేడి కృష్ణ మాదిగ, పొలిమేర దశరథ మాదిగ, నక్క కృష్ణ మాదిగ, చింత శివశంకర్ మాదిగ, వెంకటయ్య మాదిగ, పాలకృష్ణ మాదిగ, జిట్టా రవి మాదిగ, గాదె రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

- వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ, నవంబర్ 17, (ప్రజా జ్యోతి) :

పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు సహకారం అందిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ మరోసారి ఆర్థిక సహాయం అందించారు. దేవరకొండ మండలం కర్నాటిపల్లి గ్రామానికి చెందిన జాజాల బుచ్చయ్య కుమార్తె పూజ వివాహం సందర్భంగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రూ.50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్లమాద తిరుపతిరెడ్డి, నేనావత్ రమేష్ నాయక్, ఆంగోత్ సంతోష్ నాయక్, చిత్రం రమేష్, కొర్ర నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తం

- ఏడు రోజులైనా అందని మిషన్ భగీరథ నీరు. . ప్రజల తీవ్ర ఇబ్బందులు. - పట్టించుకోని మున్సిపల్ అధికారులు

- బీఆర్ఎస్ హయాంలో మూడు రోజులకు ఒకసారి.. కాంగ్రెస్ పాలనలో ఏడు రోజులైనా నీటి సరఫరా లేదు

- బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ, నవంబర్ 17, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ పట్టణంలో గత ఏడు రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు నానా అవస్థలు పడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని సకాలంలో అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడు రోజులకు ఒకసారి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేవారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏడు రోజులు గడిచినా నీటి సరఫరా లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి దేవరకొండ పట్టణంలోని అన్ని వార్డులకు వెంటనే మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.



కట్టంగూరులో కాంగ్రెస్ వర్గపోరు.. మహిళా సర్పంచ్‌కు వేధింపుల?

– పది నెలలైనా తగ్గని రాజకీయ ఆధిపత్య పోరు..


– మహిళా సర్పంచ్ కు ప్రోటోకాల్ లేదా? అభివృద్ధి నిధులకు అడుగడుగునా అడ్డంకులేనా?

– అధికార పార్టీలోనే మహిళా సర్పంచ్‌కు ఇన్ని అవమానాలా?

– కలెక్టర్‌ను ఆశ్రయించినా కొలిక్కిరాని సమస్య.. పింఛన్ ఉత్తర్వుల పంపిణీలో మరో వివాదం..

– కోమటిరెడ్డి– వేముల వీరేశం వర్గాల మధ్య ఆధిపత్య పోరే కారణమా? అధికారుల మౌనంపై స్థానికుల ప్రశ్నలు..

– ప్రజా ప్రతినిధుల మధ్య విభేదాలకు గ్రామాభివృద్ధి పింఛన్ లబ్ధిదారులు బలి కావాలా?







నల్గొండ నవంబర్ 17,(ప్రజాజ్యోతి) :

అధికార పార్టీలోనే ఉన్నా,అధికారికంగా గ్రామానికి ప్రథమ పౌరురాలైనా.. మహిళా సర్పంచ్‌కు మాత్రం అడుగడుగునా అవరోధాలే ఎదురవుతున్నాయనే ఆరోపణలు కట్టంగూరు మండలంలో రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. గ్రామాభివృద్ధి కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధికి సహకారం అందించాల్సిన చోట రాజకీయ వర్గపోరు, ప్రోటోకాల్ వివాదాలు, అభివృద్ధి పనుల బిల్లుల సమస్యలు తలెత్తుతున్నాయని సర్పంచ్ వర్గం ఆవేదన వ్యక్తం చేస్తోంది. కట్టంగూరు సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ బాధ్యతలు చేపట్టి పది నెలలు గడుస్తున్నా పరిస్థితిలో మార్పు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

వర్గపోరుకు మహిళా సర్పంచ్ బలి?

కట్టంగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయనే చర్చ స్థానికంగా సాగుతోంది. ముఖ్యంగా కోమటిరెడ్డి, వేముల వీరేశం వర్గాలకు చెందిన అనుచరుల మధ్య రాజకీయ ఆధిపత్య పోరు కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ విభేదాల ప్రభావం గ్రామస్థాయి పాలనపై పడుతోందని, దాని ఫలితంగా మహిళా సర్పంచ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వర్గీయులు ఆరోపిస్తున్నారు.పార్టీ అంతర్గత రాజకీయాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన నాయకులు, వ్యక్తిగత ఆధిపత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ తన విధులను స్వేచ్ఛగా నిర్వహించుకునే పరిస్థితి లేకపోతే స్థానిక పాలన ఎలా సాగుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పింఛన్ల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం

ఇటీవల కట్టంగూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన పింఛన్ల ఉత్తర్వుల పంపిణీ సందర్భంగా మరోసారి వివాదం తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యక్రమం ముగించుకుని వెళ్లిపోయిన అనంతరం మిగిలిన పింఛన్ ఉత్తర్వుల పంపిణీ విషయంలో వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.అక్కడే ఉన్న గ్రామ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా ఉపసర్పంచ్‌తో ఉత్తర్వులు పంపిణీ చేయించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చివరకు పింఛన్ ఉత్తర్వుల పంపిణీ నిలిచిపోయింది. పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాల పంపిణీ కూడా ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలకు వేదిక కావడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సర్పంచ్‌కు గౌరవం ఏది? కార్యదర్శి బాధ్యత ఏమైంది?

గ్రామ పంచాయతీ పరిపాలనలో కీలకంగా వ్యవహరించాల్సిన పంచాయతీ కార్యదర్శి ఈ వివాదాన్ని నిబంధనల ప్రకారం పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ, సరైన స్పష్టత ఇవ్వలేదని సర్పంచ్ వర్గం ఆరోపిస్తోంది. ప్రజాప్రతినిధుల మధ్య వివాదం తలెత్తినప్పుడు అధికారుల బాధ్యత మరింత పెరుగుతుంది. అలాంటప్పుడు నిబంధనల ప్రకారం వ్యవహరించి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు మౌనంగా ఉండటానికి కారణాలేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఆమెకు తగిన గౌరవం ఇవ్వకపోవడం, విధుల నిర్వహణలో సహకరించకపోవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అభివృద్ధి పనుల బిల్లులకూ అడ్డంకులేనా?

మరోవైపు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల విషయంలోనూ సమస్యలు ఎదురవుతున్నాయని సర్పంచ్ వర్గం ఆరోపిస్తోంది. పనులు చేసినప్పటికీ బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందని, సంబంధిత వ్యవహారాల్లో అడ్డంకులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? బిల్లుల చెల్లింపులో సాంకేతిక కారణాలున్నాయా? లేక రాజకీయ విభేదాల ప్రభావం ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.గ్రామాభివృద్ధి కోసం పనిచేయాల్సిన సర్పంచ్‌కు అవసరమైన సహకారం అందకపోతే అభివృద్ధి పనులు ముందుకు ఎలా సాగుతాయని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

కలెక్టర్‌ను ఆశ్రయించినా ఫలితం శూన్యమేనా?

తనకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ ఇప్పటికే జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించినట్లు సమాచారం. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదని ఆమె వర్గం ఆవేదన వ్యక్తం చేస్తోంది. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్య వెళ్లినప్పటికీ మండలస్థాయిలో పరిష్కారం ఎందుకు లభించడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఒక మహిళా ప్రజాప్రతినిధి తన బాధ్యతలను నిర్వర్తించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వస్తున్నప్పుడు జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీవో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వర్గపోరుకు ఫుల్‌స్టాప్ పెట్టేదెవరు?

కట్టంగూరు మండలంలో కొనసాగుతున్న రాజకీయ విభేదాలు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం చివరకు గ్రామ ప్రజలపై ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ ఆధిపత్య పోరులో మహిళా సర్పంచ్ ఇబ్బందులు పడటం, అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయనే ఆరోపణలు రావడం, పింఛన్ల వంటి సంక్షేమ కార్యక్రమాల్లో వివాదాలు తలెత్తడం పాలనా వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని సర్పంచ్ ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని, ప్రోటోకాల్ వివాదానికి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలని, అభివృద్ధి పనుల బిల్లుల వ్యవహారాన్ని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల కోసం ఎన్నికైన ప్రజాప్రతినిధుల మధ్య ఆధిపత్య పోరు ఎందుకు? మహిళా సర్పంచ్‌కు విధుల నిర్వహణలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాల్సిన బాధ్యత అధికారులకు లేదా? రాజకీయ విభేదాల మధ్య గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం బలికావాలా? కట్టంగూరులో నెలకొన్న ఈ పరిస్థితికి జిల్లా యంత్రాంగం ఎప్పుడు ముగింపు పలుకుతుందో వేచి చూడాల్సిందే.

నవజాత శిశువులకు అధునాతన వైద్యం

- మలక్‌పేట్ యశోదలో లెవల్-3

ఎన్ఐసీయూ సేవలు- నెలలు నిండని, తక్కువ

బరువున్న పసికందులకు ప్రత్యేక చికిత్సలు

- డాక్టర్ సత్యప్రియ సాహూకన్సల్టెంట్

పీడియాట్రిషియన్, నియోనేటాలజిస్ట్



చౌటుప్పల్, నవంబర్ 17(ప్రజా జ్యోతి):

నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణకు మలక్‌పేట్ యశోద ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, నియోనేటాలజిస్ట్ డాక్టర్ సత్యప్రియ సాహూ తెలిపారు. నెలలు నిండకముందే జన్మించిన, తక్కువ బరువుతో పుట్టిన, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శిశువులకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధిక అనారోగ్య ముప్పు ఉన్న శిశువులకు సకాలంలో వైద్యం, నిరంతర పర్యవేక్షణ అందించేందుకు ఆసుపత్రిలో లెవల్-3 నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ) సేవలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, శ్వాస వైఫల్యం, నియోనేటల్ సెప్సిస్, ఇతర ఇన్‌ఫెక్షన్లు, కామెర్లు వంటి సమస్యలకు ఆధునిక చికిత్సలు అందిస్తామన్నారు. పుట్టుక సమయంలో ఆక్సిజన్ అందక తలెత్తే సమస్యలు, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం, శరీర ఉష్ణోగ్రతలో అస్థిరత వంటి పరిస్థితులను కూడా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని వివరించారు.శిశువుల ఆరోగ్య పరిస్థితిని బట్టి తల్లిపాలు, ట్యూబ్ ఫీడింగ్, నరాల ద్వారా పోషకాహారం అందించే సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. చికిత్సతో పాటు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత శిశువుల సంరక్షణపై తల్లిదండ్రులకు మార్గదర్శకత్వం కల్పిస్తామన్నారు.నవజాత శిశువులు పాలు సరిగా తాగకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీర ఉష్ణోగ్రతలో అసాధారణ మార్పులు, అధిక నీరసం, స్పందన తగ్గడం, మూర్ఛలు, కామెర్లు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.అధిక ఆనారోగ్య ముప్పు ఉన్న శిశువులకు మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యంగా తల్లిదండ్రుల ఒడికి చేర్చడమే తమ లక్ష్యమని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. డిశ్చార్జి అనంతరం వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. సమావేశంలో డాక్టర్ శ్రీహర్ష, ఆసుపత్రి ప్రతినిధులు ఎ. వాసుకిరణ్‌రెడ్డి, ప్రసాద్, నితిన్ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 97057 71230, 99499 98378 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

అయ్యప్ప మహా మండల పడిపూజకు ఏర్పాట్లు

భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని గురుస్వామి మామిడి సైదులు పిలుపు..

పెన్‌పహాడ్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

అయ్యప్ప స్వామి నామస్మరణతో మండల పరిధిలోని గాజులమల్కా పురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది. అయ్యప్ప స్వామి భక్తుల ఆరాధన, గురు స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించే మహా మండల పడిపూజ మహోత్స వానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగు తున్నాయి. ఈ నెల 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు పెన్‌పహాడ్ మండలం గాజుల మల్కాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ మహోత్సవానికి గురుస్వామి మామిడి సైదులు తో మిగతా అయ్యప్ప స్వాములు ముఖ్యంగా ముందుండి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అయ్యప్ప భక్తులను సమీకరిస్తున్నారు. స్వామివారి పూజా కార్యక్రమాలు,పడిపూజ, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారనుంది. అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన స్వాములు, గురుస్వాములు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.మండల పడిపూజ అనేది కేవలం పూజా కార్యక్రమం మాత్రమే కాకుండా భక్తి, నియమ నిష్ఠలు, గురుభక్తి, ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని గురుస్వామి మామిడి సైదులు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములందరూ, భక్తులందరూ కుటుంబ సమేతంగా మహా మండల పడిపూజ మహోత్సవానికి హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురుస్వామి మామిడి సైదులు కోరారు.





భవిత సెంటర్‌లో విద్యార్థులకు క్రీడా పోటీలు

చింతలపాలెం, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

మండలంలోని భవిత సెంటర్ లో ప్రత్యేక అవసరాలు గల (సిడబ్ల్యూఎస్ఎన్) విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, రన్నింగ్, కోకో, రింగ్ బాల్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ ఆండాలు, ఎంఈఓ నారపరాజు శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సైదులు, పీడీ ఉస్మాన్, అనసూయ, ప్రమీల, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు నరేష్, నరసింహారావు, కేర్ గివ్ యువ వాలంటీర్లు లక్ష్మి, మమత, ప్రీ ప్రైమరీ టీచర్ శ్రీవాణి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో కుటుంబానికి ఆర్థిక చేయూత

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన తంతరపల్లి బాలరాజ్ మృతి చెందడంతో విషాదంలో ఉన్న వారి కుటుంబానికి పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్ రెడ్డి అండగా నిలిచారు. ఆయన తరఫున స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



సిరిపురం ఇక్కత్ చేనేత సమూహాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి





రామన్నపేట, నవంబర్ 17(ప్రజా జ్యోతి)

నాబార్డ్ సహకారంతో అభివృద్ధి చేసిన సిరిపురం ఇక్కత్ చేనేత సమూహాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా పాలనాధికారి అనురాగ్ జయంతి సందర్శించారు. చేనేత కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నాబార్డ్ గ్రామీణ వికాస నిధి కింద మంజూరు చేసిన రూ.26 లక్షల విరాళ సహాయంతో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా సిరిపురం, బోగారం, వెల్లంకి గ్రామాలకు చెందిన 20 చేనేత కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన 20 నిలబడే మగ్గాలు, మూడు పడుగు చుట్టే యంత్రాలు, మూడు ఆసు యంత్రాలను పాలనాధికారి పరిశీలించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా తొమ్మిది మంది చేనేత కార్మికులకు రూ.12 లక్షల రుణ సదుపాయం కల్పించినట్లు తెలిపారు.చేనేత ఉత్పత్తుల ప్రామాణికత, నేత కార్మికుల గుర్తింపు కోసం కోశ కృత్రిమ మేధ సహకారంతో రూపొందించిన చతురస్ర సంకేతం ఆధారిత 'వీవ్ సెన్స్' సంఖ్యాత్మక గుర్తింపు వ్యవస్థ గురించి పాలనాధికారికి వివరించారు. చేనేత ఉత్పత్తులకు విస్తృత విక్రయ అవకాశాలు కల్పించి, మధ్యవర్తులపై ఆధారపడటాన్ని తగ్గించి, కార్మికులకు మెరుగైన ధర లభించేలా అంతర్జాల విక్రయ వేదికలు, సంఖ్యాత్మక ప్రచార అవకాశాలను వినియోగించుకోవాలని పాలనాధికారి సూచించారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి నిర్వాహకురాలు ఝాన్సీ రాణి కాసర్ల మాట్లాడుతూ, చేనేత సమూహాన్ని అంతర్జాల విక్రయ వేదికలతో అనుసంధానం చేయడం ద్వారా నేత కార్మికుల ఆదాయాన్ని, జీవనోపాధిని మెరుగుపరచవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జంగారెడ్డి,





చేనేత శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, షార్ప్ ప్రధాన కార్యనిర్వహణాధికారి కూరెళ్ళ నరసింహా చారి, కార్యక్రమ నిర్వాహకులు పి.ఎన్. చారి, సమూహ సహాయకులు అంకం నాగరాజు, స్థానిక సర్పంచ్ అంబటి ఉపేంద్ర, చేనేత సహకార అధ్యక్షులు రాపోలు షణ్ముఖ, కోడి పండునాథ్, ఏలే వెంకట్నర్సు, కె. లలిత, కె. అమరేందర్, మిరియాల భారతమ్మ, బడుగు శ్యామల, బి. స్వామి, చి. శ్రవణ్ ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

యాదవ మండల అధ్యక్షుడిగా వీరబాబు

చింతలపాలెం, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

అఖిల భారత యాదవ మహాసభ చింతలపాలెం మండల నూతన అధ్యక్షుడిగా మునగ చిన్న వీరబాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కుంటి గౌర్ల లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా బడుగుల శ్రీనివాస్, కోశాధికారిగా దాసరి లింగారావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మునగ చిన్న వీరబాబు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సమాజ ఐక్యత కోసం కృషి చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు జక్కుల మల్లయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పొలినేడి శ్రీనివాసరావు, జక్కుల శంబయ్య, జాల గురవయ్య, జక్కుల జయరాం, పండగ కొరివేరయ్య, జక్కుల రమేష్, పాశం వెంకట్ నారాయణ, దొండపాడు సర్పంచ్ చెన్నకేసి వెంకయ్య, చింత్రియాల సర్పంచ్ సకినాల తిరుపతిరావు తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.




డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత చింతా బాబు మాదిగకు ఘన సన్మానం

కోదాడ టౌన్, నవంబర్ 17(ప్రజా జ్యోతి)

కోదాడ నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు యేసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత చింతా బాబు మాదిగకు మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చింతా బాబు మాదిగ అనేక యువజన కార్యక్రమాలను నిర్వహిస్తూ, యువతను సంఘటితం చేసి, వారిని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో రిజర్వేషన్ల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంపాటి పుల్లయ్య, గుండెపంగు రమేష్, 34వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు, కుడుముల రాంబాబు, రాజేష్, సామ్యూల్ కిరణ్, కోర్ కమిటీ సభ్యులు జాన్, చల్మయ్య, గోపి, కంపాటి శివాజీ, తమలపాకుల సైదులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





నేరేడుగొమ్ము మండలంలో 315 మందికి కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు

- లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

- పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి కల సాకారం..

గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





దేవరకొండ, నవంబర్ 17, (ప్రజా జ్యోతి) :

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం నేరేడుగొమ్ము మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మండలంలోని 315 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 60 వేల కొత్త పెన్షన్లు మంజూరు చేసి పేదలకు అండగా నిలుస్తోందన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

అంజమ్మ కుటుంబానికి సొంతింటి కల సాకారం

అనంతరం నేరేడుగొమ్ము గ్రామానికి చెందిన ఇరగదిండ్ల అంజమ్మ ఇందిరమ్మ ఇల్లు పూర్తికావడంతో ఎమ్మెల్యే బాలునాయక్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు ఏడాది క్రితం ఇల్లు లేదని అంజమ్మ కుటుంబం తన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేసినట్లు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వాంకునావత్ బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి లోకసాని కృష్ణయ్య, కోతి యుగంధర్ రెడ్డి, కేతావత్ బాలునాయక్, వాంకునావత్ పాపా నాయక్, గిరి యాదయ్య, పులికంటి సుధాకర్, గడ్డం వెంకటయ్య యాదవ్, కొప్పుల సురేందర్ రెడ్డి, నీలం ఆంజనేయులు యాదవ్, మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేనేత విశిష్టతను తెలుసుకున్న కృష్ణవేణి విద్యార్థులు

రామన్నపేట నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో రామన్నపేట లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. చేనేత వస్త్రాలు చేనేత ఉత్పత్తులపై అవగాహన కల్పించేందుకు హైస్కూల్ విద్యార్థులను మంగళవారం రామన్నపేట పద్మశాలి కాలనీలోని పలు చేనేత కుటుంబాలలో నిర్వహించే పనులను సందర్శించే విధంగా ఫీల్డ్ వర్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులు నేరుగా చేనేత కార్మికుల వద్దకు వెళ్లి నోరు తయారీ, మగ్గం నడిచే విధానం, చేనేత చీరలు దోవతులు ఇతర ఉత్పత్తుల తయారీ విధానం గురించి స్వయంగా చూసి తెలుసుకున్నారు. పలువురు నేత కార్మికులు విద్యార్థులకు మగ్గం పని తీరు వివరిస్తూ చేనేత వస్త్రాల ప్రత్యేకతను వివరించారు. యంత్రాలతో తయారయ్యే వస్త్రాలకు చేతితో నేసిన వస్త్రాలకు నా తేడాను విద్యార్థులు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. సురేష్, ఉపాధ్యాయులు ఎండి. అలీముద్దీన్, కే లావణ్య తదితరులు ఉన్నారు.





పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

- ప్రభుత్వ విప్ వేముల వీరేశం- జిల్లాలో కొత్తగా 27 వేల మందికి పింఛన్లు మంజూరు..

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..

- కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల బీమా..- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్









నల్గొండ నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లతో పాటు కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల బీమా అందించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో విద్య, సాగునీరు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ స్కూల్, నార్కట్‌పల్లికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించామని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి వచ్చే నెలలో లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ఇప్పటికే 1.97 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, కొత్తగా మరో 27 వేల మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఐదు రకాల పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, నకిరేకల్ నియోజకవర్గంలో కొత్త పింఛన్ల ద్వారా సుమారు రూ.1.30 కోట్లతో పాటు ప్రతినెలా మొత్తం రూ.9 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని, కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం గ్రామపంచాయతీల్లో నామినీ వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఉమేష్, అధికారులు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు సమయపాలన పాటించాలి

- ఆర్డివో రమణారెడ్డి

- ట్రైనీ ఐఏఎస్ తో కలిసి ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ,నవంబర్ 17, (ప్రజాజ్యోతి):





డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరుకావాలని మిర్యాలగూడ ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి ఆదేశించారు. మంగళవారం పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ట్రైనీ ఐఏఎస్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసిఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ల, సిబ్బంది హాజరు రిజిస్టర్లను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పిల్లల విభాగం, ప్రసూతి విభాగం, మందుల స్టోర్, ల్యాబ్, నేత్ర విభాగం, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లు, నీటి సరఫరా, టాయిలెట్స్, ఇన్ పేషెంట్ వార్డులు, డయాలసిస్ విభాగం ను సుమారు రెండు గంటలపాటు సునిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలని కోరారు. వార్డుల్లో రోగులతో ఆర్డిఓ మాట్లాడారు. డాక్టర్లు ఉదయం సుమారు 10 గంటలకు వచ్చి 12 గంటలకు వెళ్లి పోతారని,డ్యూటీ డాక్టర్ ఒక్కరే వంతుల వారిగా ఒకొక్కరే ఉంటారని ఆర్డీఓ దృష్టికి తీసుకు వచ్చినట్లు కొందరు రోగులు తెలిపారు. డాక్టర్లు ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, సక్రమంగా విధులు నిర్వహించాలని ఆర్డీవో ఆదేశించారు.

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి

- కాంగ్రెస్ మేనిఫెస్టో హామీని నిలబెట్టుకోవాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఉద్యోగులు, ఉపాధ్యాయుల వినతి

చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి చౌటుప్పల్ మండలం దామెరలో వినతిపత్రం అందజేశారు.సీపీఎస్ విధానంలో ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం లభించే పెన్షన్‌పై భరోసా లేకుండా పోతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్తు, కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెన్షన్ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

పింఛన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే

చర్యలు తప్పవు..


-19 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం..

- రోజుకు 15 వేల దరఖాస్తుల నమోదు లక్ష్యం..

- 4.86 లక్షల ఇళ్లకు పథకంపై విస్తృత ప్రచారం చేపట్టాలి..

- అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో.. - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్గొండ, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

చేయూత పింఛన్ల పంపిణీలో లబ్ధిదారుల నుంచి ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసేందుకు అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. చేయూత పింఛన్ల పంపిణీ బాధ్యతను కార్యదర్శులు, వార్డు అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని, పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై జిల్లాలోని సుమారు 4.86 లక్షల ఇళ్లకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు మున్సిపాలిటీల్లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక టెంట్ ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. రోజుకు 15 వేల దరఖాస్తులు నమోదు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కంప్యూటర్లు అందుబాటులో లేని గ్రామాల దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయాల ద్వారా అప్‌లోడ్ చేయాలని, అవసరమైన చోట టీఎంసీ, కేజీబీవీ పాఠశాలల్లోని కంప్యూటర్లను వినియోగించుకోవాలని తెలిపారు. నెట్‌వర్క్ సౌకర్యం లేని నేరేడుగొమ్ము, వైజాగ్ కాలనీ వంటి ప్రాంతాల్లో దరఖాస్తులను భౌతికంగా స్వీకరించి, సంబంధిత కార్యాలయాల్లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ల నమోదులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పులు జరగకుండా దరఖాస్తులను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పథకం అమలులో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు సంబంధించిన వీబీజీ రామ్‌జీ పనులను వంద శాతం పూర్తి చేయాలని, ఇప్పటివరకు పనులు ప్రారంభించని గ్రామాల్లో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. సర్పంచులను భాగస్వాములను చేస్తూ పనుల పురోగతిని వేగవంతం చేయాలన్నారు. జలసిరి పనుల్లో తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఇప్పటికే మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు అవసరమైన అనుమతులు వెంటనే పొంది పనులు ప్రారంభించాలని తెలిపారు.ఎంపీడీవోలు అన్ని అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి జి. రమేష్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ల మంజూరు పత్రాల అందజేత

చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను తూప్రాన్‌పేట సర్పంచ్ బక్కతట్ల రాధికా శ్రీశైలం లబ్ధిదారులకు చౌటుప్పల్ లో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థికంగా తోడ్పాటునిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదం రమేష్, వార్డు సభ్యులు మంటిపల్లి మల్లయ్య, వర్కురి బాలకృష్ణ, తూప్రాన్‌పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ముదంగుల యాదయ్య, వరికుపల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వంఎంపీడీవో ఆఫీసులో చేయూత పింఛన్ పత్రాల పంపిణీ

నార్కట్ పల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన చేయూత పంపిణీ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో కొండపాకని గూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులు గుండెబోయిన రేవంత్, జీడిమెట్ల రజిత, గోపన బోయిన రిషిత, దాసరి పద్మ, మారం లక్ష్మమ్మ, గుండెబోయిన పుష్పమ్మ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుడు నాగేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు జీడిమడ్ల చలపతి రెడ్డి, దాసరి మల్లేష్, ఇంచార్జి సెక్రెటరీ రవికుమార్, ఎండి రహీం ఖాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తిరుగు డు రవి యాదవ్ పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు.





నూతన ఎస్సై బోదాసు రాజుకు బీఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం

దేవరకొండ, నవంబర్ 17,(ప్రజా జ్యోతి) :

గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బోదాసు రాజును ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై బోదాసు రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు తమను తాము పరిచయం చేసుకుంటూ పరస్పర పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ గౌరవ సర్పంచులు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ జలాల తరలింపు ప్రతిపాదనను అడ్డుకోవాలి!

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ధర్నా

- ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి పాల్గొని ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం

- తెలంగాణ నీటి హక్కులను కాపాడకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు

హాలియా,నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

నాగార్జునసాగర్ జలాశయం నుంచి భారీ టన్నెల్ నిర్మించి కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందన్న ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి హక్కులకు, రైతాంగ ప్రయోజనాలకు భంగం కలిగించే ఈ ప్రతిపాదనలను తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి పాల్గొని ఆందోళనకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ జలాశయం తెలంగాణ రైతాంగానికి జీవనాధారమని, అలాంటి జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలించేందుకు భారీ టన్నెల్ నిర్మాణానికి ప్రయత్నించడం తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటాకు నష్టం కలిగించే ఎలాంటి ప్రతిపాదనలనైనా సహించేది లేదని స్పష్టం చేశారు.'అమరజీవి జలపథం' పేరుతో నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాలను తరలించేందుకు సుమారు రూ.1,200 కోట్ల వ్యయంతో భారీ టన్నెల్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించిందని వారు ఆరోపించారు.ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే తెలంగాణ నీటి ప్రయోజనాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన





వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్‌పై ఆధారపడుతున్న తెలంగాణ రైతాంగానికి ఈ పరిణామం ఆందోళన కలిగిస్తోందన్నారు.తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని వారు ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత జలవనరుల సంస్థల దృష్టికి తీసుకెళ్లి, తెలంగాణకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ విషయంలో బీజేపీ నాయకులు కూడా స్పందించాలని సూచించారు.నాగార్జునసాగర్ జలాశయం నీటి ప్రయోజనాలను కాపాడుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యతని,రైతాంగ భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన టన్నెల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని, తెలంగాణ నీటి హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, టన్నెల్ నిర్మాణ ప్రతిపాదనలను అడ్డుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని నోముల భగత్ కుమార్, ఎం.సి. కోటిరెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ ధర్నాలో మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామ్ చందర్ నాయక్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కడారి అంజయ్య యాదవ్, రామారావు,ఎక్కాలూరి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య,రవి నాయక్,వడ్డే సతీష్ రెడ్డి,కర్న నర్సిరెడ్డి, పొదిల శ్రీనివాస్,సురభి రాంబాబు, చేగొండి కృష్ణ యాదవ్,చిట్టిప్రోలు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేశ శంకర్,షేక్ సలీం,ఆంజనేయులు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచంపల్లి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు పున్న గణేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో యూనియన్ నూతన అధ్యక్షుడిగా తంతరపల్లి వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడిగా గుర్రం కాశీనాథ్, కార్యదర్శిగా ఆనందన్ బాలకృష్ణ ఎన్నికయ్యారు.అలాగే సహాయ కార్యదర్శిగా పెండెం రామకృష్ణ, కోశాధికారిగా వర్గాల దత్తు, సహాయ కోశాధికారిగా వనం నరసింహ, ప్రచార కార్యదర్శిగా పొలమెని శివ, డెవలప్‌మెంట్ సభ్యుడిగా నల్ల ఐలేష్ ఎన్నికయ్యారు. డెవలప్‌మెంట్ సభ్యులుగా వట్టిపల్లి సురేష్, మీసాల విజయ్, కార్యవర్గ సభ్యులుగా బళ్ళారి బిక్షపతి, యరాల లింగారెడ్డి, బుగ్గ ప్రభాకర్, చిలివేలు రేణుచందర్, సంకు అనిల్, మొగిలిపాక సురేష్, పూల మహేష్, సయ్యద్ ఫారద్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా దాసరి శ్రీనివాస్, రాసురి సత్యనారాయణలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి ఐకమత్యంతో కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు!

- ట్రాక్టర్లు సీజ్.. యజమానులపై కేసులు నమోదు- పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తే ఉపేక్షించేది లేదు - ఎస్సై తేజస్విని .





నడిగూడెం, నవంబర్ 17, ప్రజా జ్యోతి:

మండల పరిధిలో కేజీ వీల్స్ (దమ్ము చక్రాలు) అమర్చిన ట్రాక్టర్లను రహదారులపై నడిపితే కఠిన చర్యలు తప్పవని నడిగూడెం ఎస్సై తేజస్విని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి దమ్ము చక్రాలతో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల రవాణా సౌకర్యం కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రహదారులను కొందరు ట్రాక్టర్ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ధ్వంసం చేయడం సరికాదన్నారు. వ్యవసాయ పనుల కోసం వినియోగించే ట్రాక్టర్లకు దమ్ము చక్రాలు అమర్చి రహదారులపై నడపడం వల్ల తారు రోడ్లు దెబ్బతిని ప్రభుత్వ ఆస్తులకు భారీ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులను ధ్వంసం చేస్తూ ప్రజల భద్రతకు ముప్పు కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ట్రాక్టర్ యజమానులు, రైతులు పోలీసుల హెచ్చరికలను సీరియస్‌గా తీసుకొని దమ్ము చక్రాలతో రహదారులపైకి రావద్దని సూచించారు. పోలీసుల తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే ఎలాంటి మినహాయింపులు ఉండవని, ట్రాక్టర్ల సీజ్‌తో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై తేజస్విని తేల్చిచెప్పారు.

పించన్ల పంపిణీలో ప్రోటోకాల్ ఉల్లంఘన

- ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం కల్పించాలి

- జిల్లా సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి నిరంజన్‌గౌడ్



చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై దండు మల్కాపురం సర్పంచ్, యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి గిర్మటి నిరంజన్‌గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లను విస్మరించి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకే వేదికపై ప్రాధాన్యత కల్పించడం సరికాదన్నారు.ప్రభుత్వ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి తగిన గౌరవం ఇవ్వాల్సి ఉండగా, పార్టీ కార్యక్రమంలా నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో మంజూరైన పింఛన్ల వివరాలను సంబంధిత సర్పంచ్‌లకు అందించకపోవడం, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పార్టీ నాయకుల ద్వారా పంపిణీ చేయించడం ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించడమేనని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావివ్వకుండా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నిరంజన్‌గౌడ్ డిమాండ్ చేశారు.

దొంగతనం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష..

రూ.2 వేల జరిమానా విధించిన న్యాయస్థానం..

సమర్థవంతమైన దర్యాప్తుతో శిక్ష ఖరారు..

నల్గొండ నవంబర్ 17,(ప్రజా జ్యోతి):

దొంగతనం కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి నల్గొండలోని మూడో అదనపు న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధించినట్లు నల్గొండ టూ టౌన్ ఎస్సై డి.సైదాబాబు తెలిపారు.నల్గొండ పట్టణ టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పద్మావతి కాలనీ, పానగల్ రోడ్డుకు చెందిన కమ్మంపాటి బుచ్చయ్య (44)పై నమోదైన దొంగతనం కేసులో ఈ తీర్పు వెలువడింది. రెండు నేరాలకు విధించిన శిక్షలను ఏకకాలంలో అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశించడంతో మొత్తం మూడేళ్ల జైలు శిక్ష అమలు కానుంది.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్సై ఎం. చంద్రశేఖర్, సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, సహాయ ప్రభుత్వ న్యాయవాది ఎన్. కృష్ణయ్యతో పాటు నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఆదిరెడ్డి, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్, ఎస్సై డి. సైదాబాబు, కోర్టు విధుల అధికారి పి. వెంకటేష్, సమన్వయ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా పోలీసు అధికారి అభినందించారు. నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై సైదాబాబు హెచ్చరించారు.



నిత్యవసర సరుకులు పంపిణీ

నూతనకల్..నవంబర్ 17 (ప్రజా జ్యోతి):


పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవడం అభినందనీయమని నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన యువ రైతు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇమ్మారెడ్డి రాజా బహుదూర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి నాయకులు మేడిపల్లి అశోక్ కారోబార్ శంభయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



పోచంపల్లిలో "1,080 పింఛన్ల సంబురం"

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పోచంపల్లి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మంజూరు ప్రొసీడింగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం చేయూత పింఛన్ల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. పోచంపల్లి మండల, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1,080 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మంజూరైన నూతన పింఛన్ల నగదు ఈ నెల 19వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, కల్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వంగూరి పాండు, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, శ్రీరామ్ మంజుల లింగస్వామి, సర్పంచులు, అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం.. ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

- రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

విత్తన దుకాణాలను ఆకస్మికంగా

- తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

కోదాడ టౌన్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి)::

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం కోదాడ మండలంలోని పలు విత్తన దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన డీలర్లతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఆరుతడి పంటల విత్తనాలైన పెసర, కంది, మినుము, మొక్కజొన్న, నువ్వులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా విత్తన బిల్లు, రసీదు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే సహించేది లేదని స్పష్టం చేశారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలను, కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగం అధికంగా ఉండే వరి పంటకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పెసర, కంది, మినుము, నువ్వులు, కూరగాయలు వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి ఎద్దడి పరిస్థితులను అధిగమించవచ్చని తెలిపారు. రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి లభ్యతను బట్టి సాగు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజని, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.



ఈనెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 17(ప్రజా జ్యోతి):

కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.ఈనెల 19 నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా ఈ పథకానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పథకం అమలుపై మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందజేస్తామని వివరించారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవచ్చని,రేషన్ కార్డు లేని కుటుంబాలకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించిందని స్పష్టం చేశారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి రుసుము, ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారుడి వయసు ధ్రువీకరణకు ఆధార్ కార్డు తప్పనిసరని పేర్కొన్నారు.కుటుంబాన్ని పోషించే వ్యక్తి బీమా పొందే వ్యక్తిగా,కుటుంబ సభ్యులు నామినీలుగా ఉంటారని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను కూడా పేర్కొనవచ్చని



తెలిపారు.దరఖాస్తులో కుటుంబ పోషకుడి వివరాలతో పాటు నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు కార్యాలయాల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కేంద్రానికి ఒక ఇన్‌చార్జిని నియమించి, ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.మూడు నుంచి నాలుగు క్లస్టర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించి గ్రామాల వారీగా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.రేషన్ కార్డు ఆధారంగా దరఖాస్తులో ముందుగానే కొన్ని వివరాలు నమోదై ఉంటాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ పోషకుడు, నామినీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతచేయాలని, వాటిని మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తుల హార్డ్ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో భద్రపరచాలని ఆదేశించారు.ప్రత్యేక ఫొటోలు లేదా



అదనపు డిక్లరేషన్లు అవసరం లేదని, దరఖాస్తు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని స్పష్టం చేశారు.పథకంపై గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని, ముందస్తుగా గ్రామాల్లో దండోరా వేయించాలని అధికారులకు సూచించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేక అధికారులు ప్రతిరోజూ స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈవో శిరీష, సీపీవో కిషన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, డీఎల్పీవో తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు..

నూతనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన తూటి సోమిరెడ్డి (55) కి మంగళవారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమిరెడ్డి తన వ్యవసాయ భూమిని పరిశీలించేందుకు (టీవీఎస్ ఎక్సెల్ టీజీ 29 డి 924) నెంబర్ గల మోటార్ సైకిల్ పై వెళుతుండగా 65 వ జాతీయ రహదారి పై మహబూబాబాద్ వైపు వెళుతున్న టీఎస్ 26 జి 26 26 నెంబర్ గల హుండాయ్ క్రెటా కారు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో సోమిరెడ్డికి తీవ్ర రక్త గాయాలయ్యాయని వారు తెలిపారు.చికిత్స నిమిత్తం బాధితుని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ఢీకొన్న కారు అదుపుతప్పి ఆ రోడ్డుపై పల్టీలు కొట్టగా కారు డ్రైవర్ కు గాయాలైనట్లు వారు తెలిపారు. ఈ ఘటనపై బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఆరోగ్యశాఖలో ఇక నిర్లక్ష్యానికి తావులేదు!

- పీహెచ్‌సీల పనితీరుపై రోజువారీ సమీక్ష- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

ఆరోగ్యశాఖలో పనితీరు మెరుగుపరిచి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు.వ్యక్తులపై ఆధారపడకుండా వ్యవస్థాగత మార్పులతో వైద్య సేవలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాఖలో ప్రతి అధికారి తమ బాధ్యతలను గుర్తించి, ప్రాధాన్యతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.నవంబర్ 30వ తేదీ వరకు ప్రతిరోజూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) పనితీరుపై పది నిమిషాల పాటు సమీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ప్రతి అధికారి తమ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు,బాధ్యతలు,పర్యవేక్షించాల్సిన అంశాలను జాబితా చేసుకోవాలని సూచించారు.వాటిలో అత్యంత కీలకమైన ఐదు అంశాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలన్నారు.మొత్తం పనుల్లో 80 శాతం పురోగతి సాధించేలా ఈ ఐదు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.పెండింగ్ పనులు,అత్యవసర అంశాలు,పూర్తయిన కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని ఆదేశించారు.సమీక్షకు హాజరయ్యే ప్రతి అధికారి తమ పనుల పురోగతి,పూర్తయిన పనులు,పెండింగ్‌లో ఉన్న అంశాలు,సాధించిన పురోగతి శాతాన్ని ఒక పేజీలో స్పష్టంగా పొందుపరచుకొని రావాలని సూచించారు.సమీక్ష సమావేశాలకు గైర్హాజరు కావడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

ఫైళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు



డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఫైళ్ల నిర్వహణ,పరిపాలనా విధానాలు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.నిబంధనల ప్రకారం ఫైళ్ల సర్క్యులేషన్ జరగాలని,కార్యాలయ విధానాలు,సిబ్బంది నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.పాత కారణాలు చెబుతూ పనులను ఆలస్యం చేయడాన్ని ఇకపై అంగీకరించబోమని తేల్చిచెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి


ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.టీకాల కార్యక్రమం,ప్రసూతి గదుల ఆధునీకరణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా వైద్య సేవల్లో గణనీయమైన మార్పులు తీసుకురావాలని



సూచించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ఆరోగ్యశాఖతో పాటు మున్సిపల్,పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని,ప్రతి చిన్న విషయాన్ని జిల్లా కలెక్టర్ లేదా డీఎంహెచ్‌వో స్థాయికి తీసుకురావడం సరైన విధానం కాదన్నారు. కార్యాలయంలో విధులు నిర్వహించే సమయంలో ఇతర విషయాలను పక్కనపెట్టి పూర్తి సమయాన్ని విధులకే కేటాయించాలని సూచించారు. సానుకూల దృక్పథంతో పనిచేస్తూ ఆరోగ్యశాఖలో మార్పునకు అధికారులు చొరవ చూపాలన్నారు. పనితీరు మెరుగుపరుచుకోని వారిని మారుమూల ప్రాంతాలకు బదిలీ చేయడంతో పాటు, అవసరమైతే శాఖ వెలుపలకు పంపించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. గతంలో జరిగిన విషయాలను పక్కనపెట్టి నేటి నుంచి క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో కోటిరత్నం,డిప్యూటీ డీఎంహెచ్‌వో చంద్రశేఖర్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళను కత్తితో గాయపర్చి బంగారు గొలుసు అపహరించిన దుండగుడు

మిర్యాలగూడ, నవంబర్ 17, (ప్రజాజ్యోతి):



గ్రామ శివారులో మేకలు మేపుతున్న మహిళను కత్తితో గాయపర్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు చోరీ చేసిన ఘటన మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అన్నారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కంటు లక్ష్మమ్మ మంగళవారం తనకున్న రెండు మేకలను మేపెందుకు గ్రామ శివారులోని దిలావర్ పూర్ వెళ్లే దారిలో గల పొలాల వైపు తోలుకు వెళ్తుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి అటుగా వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు లాగేందుకుయత్నించాడు. ఆమె అతనిని ప్రతిఘటించటంతో, దొంగ ఆమెను కత్తితో గాయపరచి మెడలో ఉన్న సుమారు 2 తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. దొంగ దాడిలో గాయపడిన బాధితురాలు కేకలు వేయగా, స్థానికులు ఘటన స్థలానికి వచ్చి గాయపడినబాధితురాలి నుండి వివరాలు తెలుసుకొని డయల్ 100 కి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న గ్రామీణ సీఐ పి ఎన్ డీ ప్రసాద్, ఎస్సై ఉప్పు నగేష్, నల్గొండ క్లూస్ టీమ్ సభ్యులు వచ్చి ఆధారాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారని సమాచారం.

గంజాయి రహిత నల్లగొండే లక్ష్యం..

- వన్‌టౌన్ సీఐగా సంధ్య పోగుల క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకరణ..

- అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక..

- వన్‌టౌన్ సీఐ క్రాంతి కుమార్

నల్లగొండ టౌన్ నవంబర్ 16(ప్రజా జ్యోతి):



నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా సంధ్య పోగుల క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి నుంచి నల్లగొండకు బదిలీపై వచ్చిన ఆయనకు గతంలో నల్లగొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో ఎస్సై గా విధులు నిర్వహించిన అనుభవం ఉంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సంఘవిద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డీఎస్పీ శివరామిరెడ్డి నేతృత్వంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా డయల్ 112 లేదా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

నాటుసారాపై పోలీసుల ఉక్కుపాదం

- రెండో రోజు మెరుపు దాడులు..14 కేసులు నమోదు

- 43 లీటర్ల నాటుసారా స్వాధీనం..90 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

- రూ.5 లక్షల పూచీకత్తుతో ఏడాది పాటు బైండోవర్ చేస్తాం- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లాలో నిషేధిత నాటుసారా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వరుసగా రెండో రోజు సోమవారం జిల్లా వ్యాప్తంగా తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో ఏకకాలంలో మెరుపు దాడులు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో 14 కేసులు నమోదు చేసి 43 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, తయారీకి సిద్ధంగా ఉంచిన 90 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఆదివారం ప్రారంభమైన ప్రత్యేక తనిఖీలను సోమవారం కూడా కొనసాగించారు. స్థానిక పోలీసు అధికారులు, ప్రత్యేక బృందాలు సమన్వయంతో నాటుసారా తయారీ కేంద్రాలు, విక్రయాలు జరిగే ప్రాంతాలపై విస్తృతంగా దాడులు నిర్వహించాయి. తొలిరోజు ఏడు కేసులు నమోదు కాగా, రెండో రోజు మరో 14 కేసులు నమోదు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు



మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని హేమ్లా తండా, రామాపురం గ్రామాల్లో దాడులు నిర్వహించి 6 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 50 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాలుగు కేసులు నమోదు చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో 4 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఒక కేసు నమోదు చేశారు.గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కుతుబ్‌షాపురం, కల్మలచెరువు గ్రామాల్లో 7 లీటర్ల నాటుసారా, 10 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి రెండు కేసులు నమోదు చేశారు. పెన్‌పహాడ్ పరిధిలోని జల్లమలకుంట తండాలో 5 లీటర్లు, మోతె పరిధిలోని రాయిగుంట తండాలో 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఒక్కో కేసు నమోదు చేశారు.మఠంపల్లి పరిధిలోని బిల్యానాయక్ తండా, బాడవ తండాల్లో 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేశారు. ఆత్మకూరు పరిధిలోని మంగల్కుండ, మంగల తండాల్లో 3 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని, తయారీకి సిద్ధంగా ఉంచిన 30 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఒక కేసు నమోదు చేశారు.పాలకీడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జాపురంలో 3 లీటర్లు, తిరుమలగిరి పరిధిలోని తోండ గ్రామంలో మరో 3 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఒక్కో కేసు నమోదు చేశారు.

నాటుసారా తయారీదారులపై కఠిన చర్యలు



నాటుసారా తయారీ,విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హానికరమని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడుతూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, తిరిగి నేరాలకు పాల్పడకుండా రూ.5 లక్షల పూచీకత్తుతో ఏడాది కాలానికి బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా నాటుసారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. నాటుసారా రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించేందుకు డయల్ 112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్లు 8712686026, 8712686057ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు దరఖాస్తులు త్వరగా పూర్తి చేయాలి..

- పెండింగ్ భూ సర్వేలను 15 రోజుల్లోగా పూర్తి చేయాలి..

- రోజుకు 100 ఎకరాల లక్ష్యం విధించాలి.. - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ నవంబర్ 17,(ప్రజా జ్యోతి):

వరంగల్ -ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫారం-18 దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓల) ద్వారా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పలు అంశాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-18 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న భూ సర్వేలను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూముల సర్వేలను సైతం త్వరగా పూర్తి చేయడంతో పాటు హైకోర్టు కేసులకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే రోవర్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఖాళీగా ఉండకూడదని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాలను నిరంతరం వినియోగించుకోవాలని సూచించారు.పెండింగ్ సర్వేలకు ప్రతిరోజూ కనీసం 100





ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని, సర్వే సిబ్బంది ఉదయం 8 గంటలకే క్షేత్రస్థాయికి చేరుకుని పనులు ప్రారంభించాలని ఆదేశించారు. భూ సర్వేలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం!

- కళ్లాల్లోనే అన్నదాతల పడిగాపులు

- రెండు నెలలైనా కొనుగోళ్లు ముందుకు సాగని వైనం

- వర్షం ముప్పు పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు

- బీఆర్ఎస్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. ఆరు నెలలపాటు కష్టపడి పండించిన పంటను విక్రయించుకునేందుకు రైతులు ఎదురు చూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు కళ్లాల్లో ధాన్యం పోసి రెండు నెలలు కావస్తున్నా కొనుగోళ్లు ప్రారంభం కాలేదని, కొనుగోలు కేంద్రాలు తెరిచి 20 రోజులు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం లేదన్నారు. కనీసం టార్పాలిన్లు కూడా సక్రమంగా అందించక పోవడంతో రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులకు ధాన్యం తీసుకెళ్లినా కొనుగోలు చేసేవారు లేకపోవడంతో దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయించుకోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకముందే కొనుగోళ్లు చేపట్టాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు



చేపడతామని బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు.

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుదగాని మల్లేష్ వైస్ చైర్మన్ గా ఎజాస్

ఆలేరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చందపల్లి గ్రామానికి చెందిన సుదగాని మల్లేష్ గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎంఏ ఎజాస్ మంగళవారం నియమితులయ్యారు. మరో 16 మంది పాలకవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. పాలకవర్గ సభ్యులుగా రైతు ల విభాగంలో సగ్గు కిష్టయ్య, కూలసిద్దులు, పాండురాజు సిద్దయ్య, దిడ్డిగ రమేష్, మాడోతు సుధాకర్, గడ్డమీది నిఖిల్, సుడుగు జీవన్ రెడ్డి, ఎగిడి మల్లయ్య, బోట్ల కవిత, బెజగం రాజేశ్వర్, నియమితులయ్యారు. వ్యాపారుల ట్రేడర్స్ కోటాలో సముద్రాల సత్యనారాయణ, ఇల్లెందుల మల్లేష్, నియమితులయ్యారు.అధికారిక పదవిరీత్య తుర్కపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్,జిల్లా మార్కెటింగ్ అధికారి,ఆలేరు సహాయ సంచాలకులు గుండ్లగూడెం పాలకవర్గం సభ్యులుగా నియమితులయ్యారు.





లీడ్‌క్యాంప్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

చిట్యాల నవంబర్ 17 ప్రజాజ్యోతి



లిడ్ క్యాప్ (గ్రామణజ్యోతి) భూములను పరిరక్షించడంతో పాటు, కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటోంది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంద కృష్ణ మాదిగ. మంగళ వారం చిట్యాల పట్టణంలోని మదర్ డెయిరీ గెస్ట్‌హౌస్‌లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి రాయదుర్గంలోని లిడ్ క్యాప్ భూముల్లో ఆరున్నర ఎకరాల యూనిట్ మాల్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన వెంటనే రద్దు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా పెట్రోల్ బంక్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ కోసం కేటాయించిన మూడున్నర ఎకరాల భూములను కూడా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. లిడ్ క్యాప్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంతో పాటు, కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక కమిటీని నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన ఎమ్మెల్యేను నిర్దేశించారు.ఒప్పందం ఎమ్మెల్యే వేముల వీరేశం సానుకూలంగా స్పందించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలందరితో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు కృషి అందించిన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజన్ వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ, రాష్ట్ర సమన్వయకర్త జానకిరామ్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రసాని గోపాల్ మాదిగ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నోముల పురుషోత్తం మాదిగ, మాజీ అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ కృష్ణ మాదిగ, పొలిమేర దశరథ మాదిగ, నక్క కృష్ణ మాదిగ, చింత శివ శంకర్ మాదిగ, వెంకటయ్య మాదిగ, పాలకృష్ణ మాదిగ, జిట్టా రవి, తో పాటు కొమిరె స్వామి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు ఉన్నారు.

అర్హులైన పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

చేయూత పింఛన్ పత్రాలను పంపిణీ చేసిన

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

యాదాద్రి జిల్లా గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేదల చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులను కలిపి మొత్తం 609 లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరి పత్రాలను అందజేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్లు ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలతో



ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... ఆలేరు బ్లాక్ కాంగ్రెస్

అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్.

ఈ సందర్భంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన



ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తుందని, ప్రతి పేద కుటుంబంలో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

లబ్ధిదారుల హర్షం

నూతనంగా పింఛన్ మంజూరు పత్రాలను అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమకు ఆర్థిక భరోసా కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అండం సంజీవరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్త సర్పంచులు దేవన బోయిన ఐలయ్య, గూడెపు కుమార్, ఉపేందర్, లింగాల అనిల్, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రామన్నపేటలో 960 మందికి ఆసరా పింఛన్లు పంపిణీ



రామన్నపేట నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు వేముల వీరేశం అన్నారు.రామన్నపేట పట్టణంలోని జెపి గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వితంతువులు, దివ్యాం గులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రామన్నపేట మండల పరిధిలో మొత్తం 960 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు.ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మంజూరైన నూతన పింఛన్ల నగదు ఈ నెల 19న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, ఏక కిటికీ అధ్యక్షులు నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, తిమ్మాపురం మహేందర్, జింకల ప్రభాకర్, ఉప సర్పంచ్ మోటి రమేష్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు ఎండి రయాన్,





గుత్త నర్సిరెడ్డి, పూస బాలకృష్ణ, ఎండి అక్రమ్, యువజన నాయకుడు బట్టి సంతోష్, పైల వెంకట్ రెడ్డి, శోభ, మోటి మహేష్, అంజద్, లవణం సాయి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.